ఉయ్యూరు 16వ వార్డులో అభ్యర్థి మలావతు మోహన్‌నాయక్‌తో కలిసి ప్రచారం చేస్తున్న చైర్‌పర్సన్ అభ్యర్థి పైడిముక్కల దివ్య, దేవభక్తుని చక్రవర్తి తదితరులు



విజయవాడ 70వ డివిజన్‌లో ప్రచారంలో భాగంగా డప్పు వాయిస్తున్న మేయర్ అభ్యర్థి భాగ్యలక్ష్మి, కార్పొరేటర్ అభ్యర్థి పెనుమత్స సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే మల్లాది



విజయవాడ 39వ డివిజన్‌లో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్న అభ్యర్థి బండారి వసంత కుమారి, చిత్రంలో వెలంపల్లి శ్రీనివాసరావు



హోరెత్తిన ప్రచారం

మునిసి'పోల్స్' ప్రచారం ఉవ్వెత్తున సాగుతోంది. అన్ని పార్టీల అభ్యర్థులు ఉత్సాహంగా ఓటరు బాట పడుతున్నారు. వైఎస్సార్ సీపీ వ్యూహాత్మకంగా ప్రచారంలో ముందుకు సాగుతోంది. ఇంటింటికీ వెళ్లి గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ఇంటి గడప వద్దకే చేరిన సంక్షేమాన్ని గుర్తు చేస్తున్నారు. మరోసారి అలాంటి సువర్ణ పాలన రావాలంటే తమను గెలిపించాలని విన్నవిస్తున్నారు. కూటమి రెండున్నరేళ్ల పాలనలో ఎదుర్కొంటున్న కష్టాలు, నష్టాలు వివరిస్తూ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. గురువారం ఆయా చోట్ల నగరపాలక సంస్థల మేయర్, మునిసిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థులతో పాటు వార్డు, డివిజన్ అభ్యర్థులు, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తలు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్

యువకుడిని కొట్టి చంపిన కేసులో నలుగురికి రిమాండ్

విజయవాడలీగల్: విజయవాడ పటమట డొంకరోడ్డులోని ఓ పాన్ షాపు ఫ్రిడ్జ్ నుంచి రూ.20 విలువైన వాటర్ బాటిల్ కాజేయడానికి ప్రయత్నించాడన్న కారణంతో తెలంగాణలోని నల్గొండ జిల్లాకు చెందిన మాస సాయికుమార్ (33) అనే వ్యక్తిపై నలుగురు వ్యక్తులు కర్కశంగా దాడి చేసి ప్రాణాలు తీశారు. అతను వాటర్ బాటిల్ తీస్తుండగా గమనించిన షాపు సిబ్బంది రవిశంకర్, శంకర్‌లతో పాటు మరో ఇద్దరు యువకులు పోతురెడ్డి నవీన్, సాయిప్రణీత్ కలసి సాయి కుమార్‌ను విద్యుత్ స్తంభానికి కట్టేసి సుమారు రెండు గంటల పాటు కర్రలతో విచక్షణారహితంగా కొట్టడంతో అతడు ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా కేసు నమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. గురువారం విచారణ అనంతరం వైద్యపరీక్షలు నిర్వహించి 8వ అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ న్యాయస్థానంలో హాజరుపరిచారు. న్యాయమూర్తి వచ్చే నెల 4వ తేదీ వరకు రిమాండ్ విధించారు. అనంతరం వారిని విజయవాడ జిల్లాజైలుకు తరలించారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
MUNICIPAL ADMINISTRATION DEPARTMENT
MACHILIPATNAM MUNICIPAL CORPORATION
'e' - PROCUREMENT NOTICE

Tender Notice No. 20/MMC/MGF/2026-27; Dt. 22-10-2026	
Number of works - 6	Value of Works (EST) Rs. 55,86,000.00/-
Bid document Download starting Date	23-10-2026 @ 10:30 PM
Bid document Download End Date	31-10-2026 @ 10:00 AM
Last Date & time for Receipt of Bids	31-10-2026 @ 10:30 AM
Technical Bid opening date	31-10-2026 @ 11:00 AM

Name and Address : **Municipal Commissioner, Machilipatnam Municipal Corporation, Pin Code : No. 521 001, Fax : 08672-222856**
Further details can be seen @ 'apeprocurement' market place **www.apeprocurement.gov.in**
Sd/- Municipal Commissioner
Machilipatnam Municipal Corporation

'ఆ మహిళా ఖైద్యురాలి ఆచూకీ చెప్పండి'

లబ్బీపేట(విజయవాడతూర్పు): నందిగామలోని 8వ వార్డు కౌన్సిలర్‌గా నామినేషన్ వేసిన మహిళా వైద్యురాలిని టీడీపీ గూండాలు కిడ్నాప్ చేసి, బలవంతంగా నామినేషన్ విత్‌డ్రా చేయించగా, ఇప్పటి వరకూ ఆమె ఆచూకీ తెలియడం లేదంటూ ఎమ్మెల్సీ మొండితోక అరుణకుమార్ గురువారం రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నగరంలోని ఎస్ఈసీ కార్యాలయంలో ఎన్నికల కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థ దిగజారిపోయిందనేందుకు కూటమి పాలనే నిదర్శనమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా నామినేషన్‌లు వేయకుండా అరాచకాలు చేశారని, చివరకు సుప్రీం కోర్టు మొట్టికాయలు వేయాల్సి వచ్చిందన్నారు. ప్రజల ఓటు హక్కును కాలరాసే విధంగా టీడీపీ వికృత చేష్టలు చేస్తోందన్నారు.

ఆ మహిళ ఎక్కడ?

నందిగామ 8 వార్డుకు నామినేషన్ దాఖలు చేసిన మహిళా వైద్యురాలు క్లినిక్‌లో ఉండగా టీడీపీ గూండాలు కిడ్నాప్ చేశారని, ఆమెతో బలవంతంగా నామినేషన్ విత్‌డ్రా చేయించిన తర్వాత



ఎస్ఈసీకి వినతిపత్రం అందచేస్తున్న ఎమ్మెల్సీ అరుణకుమార్

ఇప్పటి వరకూ ఆమె ఆచూకీ తెలియడం లేదని ఎమ్మెల్సీ అరుణకుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆ వార్డుకు మళ్లీ నామినేషన్‌లు స్వీకరించాలని ఎమ్మెల్సీ అరుణకుమార్ డిమాండ్ చేశారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
డ్రైస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫ్‌ఫి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ షాహిన్నా హుస్సేన్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 9989179786
ఆస్తి తనిఖీ కొరకు : 9494526440

Appendix - IV-A
[See Proviso to Rule 8 (6) R/w Rule 9 (1)]
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 (6)కు R/W రూల్ 9 (1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్స్) వారికి ఋణగ్రహీతలు : శ్రీమతి కొప్పూరి అలియాస్ అలి శ్రీ నాగ జ్యోతి, తండ్రి : కొప్పూరి సుబ్బారెడ్డి, భర్త : అటి అవినాష్, #ఫ్లాట్ నెం. 1 (ఎస్.ఎఫ్-1), ఎస్.వి.ఆర్. రెసిడెన్సీ, బెల్లంవారి వీధి, రామపరేప్పాడు, విజయవాడ - 521108. మరొక చిరునామా : సమీప డోర్ నెం. 12-69, ఫ్లాట్ నెం. బి.ఎఫ్-3 (403), శ్రీ గణపతి రిచ్ ల్యాండ్స్ అపార్ట్‌మెంట్, ప్రసాదంపాడు, విజయవాడ - 521108. వారు డిమాండ్ నోటీసు తేది : 02-03-2026 ప్రకారం తేది : 02-03-2026 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ. 35,09,892/- (అక్షరాలా ముప్పై ఐదు లక్షల తొమ్మిది వేల ఎనిమిది వందల తొంభై రెండు రూపాయలు మాత్రమే) + తేది. 03-03-2026 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్‌లు మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా ఉంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" "మరియు రికార్డ్ లేకుండా" పద్ధతిపై తేది : 03-12-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతలు & హామీదారులకు ఇందుమూలముగా సూచించడమైనది.

షెడ్యూల్ ఆస్తి వివరములు : షెడ్యూల్ "ని": స్థిరాస్తి యొక్క వివరణ: షెడ్యూల్ : ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ తూర్పు (గుణదల) రిజిస్ట్రేషన్ జిల్లా రిజిస్ట్రార్ పరిమితులు, విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడు గ్రామ పంచాయతీ ప్రాంతం, ప్రసాదంపాడు ఆర్.ఎస్.నెం. 81/4 డోర్ నెం: 12-69 దగ్గర, శ్రీ నాగ జ్యోతి, తండ్రి : కొప్పూరి సుబ్బారెడ్డి, భర్త : అటి అవినాష్‌కు చెందినది. రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 5878/2019, తేదీ 05.08.2019, జెఎస్‌ఆర్‌ఓ గుణదల, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా మరియు **సరిహద్దులు: అపార్ట్‌మెంట్ సరిహద్దులు: తూర్పు:** శ్రీ గణపతి ఎన్‌క్లేవ్‌కు చెందిన ఆస్తి; **దక్షిణం :** 18 అడుగుల వెడల్పు గల బజార్; **పడమర :** బల్లెం నాగేశ్వరరావు గారి ఆస్తి; **ఉత్తరం:** జాలాది సరస్వతమ్మ గారు ఇతరులకు విక్రయించిన ఆస్తి. ఈ నాలుగు సరిహద్దుల మధ్య 555 చ.గ.లు లేదా 464.05 చ.మీ.ల విస్తీర్ణంగల స్థలం ఉంది, ఇందులో 34.68 చ.గ.లు లేదా 28.99 చ.మీ.ల అవిభక్త మరియు అనిర్దిష్ట వాటా ఉంది.

ఐటమ్ నెం. 2: పైన తెలిపిన షెడ్యూల్ దాఖలా స్థలంలో శ్రీ గణపతి రిచ్ ల్యాండ్స్ అపార్ట్‌మెంట్స్ పేరుతో నిర్మించుచున్న జి.సి.సి. బిల్డింగ్ నందు మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం: టి.ఎఫ్-3 (403). **అపార్ట్‌మెంట్‌కి హద్దులు : ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు:** ఉమ్మడి కారిడార్; **దక్షిణం:** లిఫ్ట్, మెట్ల మార్గం మరియు ఉమ్మడి కారిడార్; **పడమర:** ఓపెన్ టు స్కై; **ఉత్తరం:** ఓపెన్ టు స్కై, పై సరిహద్దుల మధ్య 1,070 చ.అ.లు (ఫ్లింత్ ఏరియా, ఉమ్మడి ప్రాంతంతో కలిపి) 80 చ.అ.ల పార్కింగ్ ప్రాంతం గల ఒక ఆర్.సి.సి. నివాస ఫ్లాట్. అక్షాంశాలు : 16.518550, రేఖాంశాలు : 80.684878

రిజర్వు ధర : రూ. 31,51,000/- ధరావత్తు : రూ. 3,15,100/- బిడ్ పెంపుదల : రూ. 10,000/-

ఇ-వేలం తేది : 03-12-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ నుండి సా॥ 04.00 గం॥ల వరకు వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు.

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : తేది : 23-10-2026 నుండి 02-12-2026 వరకు ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు :

1) అమ్మకం యొక్క సవిరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యొక్క వెబ్ సైట్ : **www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices** లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీస్ ప్రొవైడర్ **M/s. PSB Alliance and M/s. Baanknet** యొక్క ఇ-వేలం పోర్టల్ : **https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com** & టోల్ ఫ్రీ ఫోన్ నెం. : +91-8291220220, **Mail ID : support.baanknet@psballiance.com.** ను సంప్రదించండి.

2) **ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు, అదనపు స్టాంప్ డ్యూటీ, బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన / నాన్ జ్యుడీషియల్ బకాయిలు, పన్నులు, రేట్లు, అస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.**

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి. (Pre-bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి. మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ (ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు. కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి.ను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.

ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.

తేది : 21-10-2026, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వన్‌టౌన్ పీఎస్‌లో వైభవంగా చండీహోమం

పూర్ణాహుతితో ఉత్సవాలకు ముగింపు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): దసరా శరన్నవరాత్రి మహోత్సవాల ముగింపును పురస్కరించుకొని వన్‌టౌన్ పోలీసుస్టేషన్ ప్రాంగణంలో గురువారం అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. దసరా ఉత్సవాల సందర్భంగా స్టేషన్ ప్రాంగణంలో కలశాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించిన విషయం తెలిసిందే. ముగింపు సందర్భంగా వన్‌టౌన్ పోలీసుస్టేషన్ ప్రాంగణంలో చండీహోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు పలువురు ఐపీఎస్ అధికారులు స్వయంగా హాజరై పూర్ణాహుతిలో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తర్వాత పోలీసు కమిషనర్ రాజశేఖరబాబు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేలాదిమంది పేదలతో పాటు, సీపీ, పోలీసు కుటుంబాలు సైతం స్టేషన్ ప్రాంగణంలో



వన్‌టౌన్ పీఎస్‌లో సీపీ రాజశేఖర్‌బాబుకు అమ్మవారి ఫొటోను అందిస్తున్న సీఐ గుణరాము

అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. స్థానిక సీఐ గుణరాము కార్యక్రమాలను నిర్వహించారు.

ఉత్సవాలను విజయవంతం చేశాం..

తమ పోలీసు శాఖ అంకిత భావంతో పని చేసి దసరా ఉత్సవాలను విజయవంతం చేశారని పోలీసు కమిషనర్ రాజశేఖరబాబు అన్నారు. వన్‌టౌన్ స్టేషన్ ప్రాంగణంలో పూజల అనంతరం ఆయన సిబ్బందిని అభినందించారు.

విజయవాడ రైల్వే డివిజన్‌లో సీబీఐ తనిఖీలు!

రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): రాజీవ్‌గాంధీ పూల మార్కెట్ తరలింపు విషయంలో కొందరు రైల్వే అధికారులు వ్యాపారస్తులకు అనుకూలంగా వ్యవహరించేందుకు వారి నుంచి పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకున్నట్లు వస్తున్న ప్రచారంతో సీబీఐ అధికారులు విజయవాడ రైల్వే డివిజన్‌లో సోదాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. నగరపాలకసంస్థ కార్యాలయం వద్ద ఉన్న రాజీవ్‌గాంధీ పూల మార్కెట్‌లో రైల్వేకు చెందిన కొంత స్థలం ఉంది. అయితే ఆ స్థలం ఖాళీ చేయించి అక్కడ స్టేషన్ పునరాభివృద్ధి, యార్డ్ పునర్నిర్మాణం పనులు చేపట్టాల్సి ఉంది. అందుకోసం రైల్వేశాఖ దుకాణాదారులకు నోటీసులు జారీ చేయడంతో కొంతమంది వ్యాపారులు తరలివెళ్లగా అందులోని 81 షాపుల నిర్వాహకులు మాత్రం ఖాళీ చేయకుండా అక్కడే వ్యాపారాలు చేసుకుంటున్నారు. దీనిపై రైల్వే అధికారులు వాటిని తొలగించి స్థలం స్వాధీనం చేసుకునేందుకు రంగం సిద్ధం చేశారు. నగరపాలకసంస్థ, పోలీసుల సహకారంతో ఈ నెల 24న దుకాణాలను తొలగించేందుకు సిద్ధపడ్డారు.

అధికారులకు ముడుపులు?

దీనిపై కొంత సమయం ఇప్పించేందుకు పూలమార్కెట్ వ్యాపారులు రైల్వే అధికారులకు సుమారు రూ. 15 లక్షలు ముడుపుల రూపంలో ఇవ్వడంతో వారు వ్యాపారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఇప్పటికే దుకాణాలను ఖాళీ చేసిన కొందరు వ్యాపారులు సీబీఐ అధికారులకు ఫిర్యాదు చేయగా దీనిపై వారు విజయవాడలోని సంబంధిత విభాగంలోని పలువురు అధికారులను విచారణ చేసి పలు పత్రాలను స్వాధీనం చేసుకుని వెళ్లినట్లు విశ్వసనీయ సమాచారం.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ శ్రీనివాస ట్యూషన్స్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA ✆ 99493 08940 [B-779888]

■ 10th & ఇంటర్ ఫెయిల్ అయ్యారా! అక్టోబర్‌లో ఎగ్జామ్‌లో పాస్ అవ్వండి ఆంధ్రా, నాగార్జున యూనివర్శిటీల ద్వారా Degree, PG, MBA, MCA, భవ్య అకాడమీ, (Since: 2001). ✆ 99486 65678 [B-78]

Services

■ లోన్ కంపెనీ అన్ని రకాల రుణాల సలహాలు అందిస్తుంది. ఆస్తి, ప్రాజెక్ట్, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార, గృహ, గ్రూప్ రుణాల సలహాలు. ఏజెంట్లకు స్వాగతం. 89619 20779 [G-46]

BUSINESS OFFER

■ ITR/Salary Slip లేకుండా 48 గంటల్లో హోమ్‌లోన్ పొందడం కష్టం కాదు. Home First మీకు సహాయం చేయడానికి, సలహాలకి కాల్ చేయండి: 7406393937 [HA-621]

Wanted

■ ప్రముఖ బ్యాంక్ అనుబంధ నంద్యాల నందు పార్ట్ టైమ్‌గా వర్క్ చేయుటకు M/F అభ్యర్థులు కావలెను. వయస్సు: 25 yrs+, Q: ఇంటర్ / డిగ్రీ. ✆ 98484 89159 [B-366]

■ డైరక్ట్ జాయినింగ్ ప్రముఖ Ltd కంపెనీలలో సూపర్‌వైజర్స్, స్టార్ ఇంచార్జీ డ్రైవర్స్, ITI Dip, All, కా.(రూం, భో) PF, ESI సౌకర్యం కలదు. జీ 18-35 వేలు. ✆ 85209 21079 [B-803475]

■ విజయవాడ పటమటలో అగ్రిమెంట్స్ టైప్ చేయుటకు తెలుగు డిటిపి అపరేటర్లు కావలెను. స్త్రీ /పురుషులు మంచి జీతం ఇవ్వబడును. సంప్ర. ✆ 98480 75173 [B-803468]

■ విజయవాడలోని గూడవల్లి, నున్న, నూరంపల్లి, రామవరప్పాడు, తుమ్మూరు ప్రాంతాలలో మేల్ సెక్యూరిటీ గార్డ్స్, సి॥ సూపర్‌వైజర్స్ కావలెను. వసతి కలదు. ✆ 85004 05004, 87907 82255 [G-802781]

■ English Maths and Science High School టీచర్స్ కావలెను. శ్రీ హైగ్రీవ ఇంగ్లీష్ మీడియం స్కూల్, పాయకాపురం, విజయవాడ. ✆ 94929 79470, 95052 26150 [C-1340901]

ప్రకటన గోరంత! స్పందన కొండంత!!
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
* షరతులు వర్తిస్తాయి
◆ అద్దెకు ◆ అమ్మకం ◆ రియల్ ఎస్టేట్ ◆ ఫర్నీచర్స్ ◆ ఆటోమొబైల్స్ ◆ కంప్యూటర్స్ ◆ సర్వీసెస్ ◆ కావలెను
ఎస్టబ్లిష్ జిల్లా + కృష్ణాజిల్లా నాలుగు లైన్లు రూ. 600/- ప్రతి అదనపు లైను రూ. 125/- +5% GST
పద్మ ఆర్కిడ్ బిల్డింగ్, రుక్మిణి కాంప్లెక్స్ రోడ్, మలబార్ గోల్డ్ ఎదురు రోడ్, లబ్బీపేట, విజయవాడ.
సాక్షి క్లాసిఫైడ్స్
ఫోన్ : 99122 20347

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
డ్రైస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫ్‌ఫి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. ముత్తేశ్వరరావు (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 88866 40777
ఆస్తి తనిఖీ కొరకు : 92912 32223

Appendix – IV –A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)కు రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి ఋణగ్రహీత: మెస్సర్స్ ఎకె అక్వా ఫీడ్స్, ప్రొప్రయిటర్: శ్రీమతి కలపాల సుభారాణి, ప్లాటు నెం.123, రెండవ క్రాస్ రోడ్డు, 4వ రోడ్డు, జవహర్ ఆటో నగర్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520007. శ్రీమతి కలపాల సుభారాణి, ప్లాటు నెం.123, రెండవ క్రాస్ రోడ్డు, 4వ రోడ్డు, జవహర్ ఆటో నగర్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520007. (ప్రొప్రయిటర్), భర్త: కజయ్, డోర్ నెం.54-6-3, నాల్గవ క్రాస్ రోడ్డు, సాయి హోటల్ దగ్గర, ఆటోనగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007. శ్రీ కలపాల రాజేష్, తండ్రి: జనార్ధనరావు, డోర్ నెం.54-6-3, ఫ్లాట్ నెం.123, రెండవ క్రాస్, 4వ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్. శ్రీమతి తిల్లారి మేరి, భర్త: తిల్లారి రామారావు, డోర్ నెం.59-8-2, ఫన్ టైమ్ ఇండోర్ స్టేడియం ఎదురుగా, టీచర్స్ కాలనీ, పటమట, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్. శ్రీమతి కలపాల సునీత, తండ్రి: జనార్ధనరావు, డోర్ నెం.54-6-3, ఫ్లాట్ నెం.123, 2వ క్రాస్, 4వ రోడ్డు, ఆటో నగర్, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్. శ్రీ కలపాల విజయ్, తండ్రి: జనార్ధనరావు, డోర్ నెం.54-6-3, ఫ్లాట్ నెం.123, రెండవ క్రాస్, 4వ రోడ్డు, ఆటో నగర్, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్. శ్రీ కలపాల అజయ్, తండ్రి: జనార్ధనరావు, ఫ్లాట్ నెం.123, రెండవ క్రాస్, 4వ రోడ్డు, కొమ్మినేని ఆటో మొబైల్స్ ఎదురుగా, ఆటో నగర్, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్. వారు డిమాండ్ నోటీసు తేది 20-03-2025 ప్రకారం తేది.26-02-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.1,24,47,960/- (అక్షరాల ఒక కోటి ఇరవై నాలుగు లక్షల నలభై ఏడు వేల తొమ్మిది వందల అరవై రూపాయలు మాత్రమే) + తేది. 27.02.2025 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో మన్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా ఉన్నదో అది" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రికార్డ్ లేకుండా" పద్ధతిపై" తేది: 16-11-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా సూచించటమైనది.

షెడ్యూలు ఆస్తి వివరములు

రిజిస్ట్రర్ సేల్ డీడ్ నెం.1874/1989, తేది.03.03.1989 (1000 చ.గ.ల మొత్తంలో 1) 500 చ.గ.లు దాక్యుమెంట్ నెం.38/2001 (ప్రకారం అమ్మబడినది మరియు 2) 191.04 చ.గ.లు దాక్యుమెంట్ నెం.3478/2003 (ప్రకారం అమ్మబడినది) ప్రకారం శ్రీ కలపాల జనార్ధనరావు గారి చట్టరీత్యా వారసులు 1. శ్రీమతి తిల్లారి మేరి, 2. శ్రీమతి కలపాల సునీత, 3. శ్రీ కలపాల విజయ్, 4. శ్రీ కలపాల అజయ్ & 5. శ్రీ కలపాల రాజేష్ వారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి : కృష్ణా జిల్లా, విజయవాడ యస్ఆర్ఓ పరిధి మరియు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, విజయవాడ, పటమట, జవహర్ ఆటోనగర్, నాల్గవ లైన్, రెండవ క్రాస్ రోడ్డు, మున్సిపల్ వార్డు నెం.32/5, బ్లాకు నెం.8-ఎ, పాత అసెస్‌మెంట్ నెం.36318, కొత్త అసెస్‌మెంట్ నెం.270067, ప్లాటు నెం.123 భాగంలో 289.0 చ.గ.ల నివాస స్థలం అందు ఆర్‌సిసి రూఫ్ క్రింద, మొదటి మరియు రెండవ అంతస్తులతో గల భవనం యావత్తు ఆస్తి శ్రీ కలపాల జనార్ధనరావు, తండ్రి: సల్లయ్య (మరణించినారు) వారి లీగల్ వారసులు: 1.శ్రీమతి తిల్లారి మేరి, తండ్రి: జనార్ధనరావు, 2. కలపాల సునీత, తండ్రి: జనార్ధనరావు, 3.శ్రీ కలపాల విజయ్, తండ్రి: జనార్ధనరావు, 4.శ్రీ కలపాల అజయ్, తండ్రి: జనార్ధనరావు, 5.శ్రీ కలపాల రాజేష్ తండ్రి: జనార్ధనరావు గార్లకు చెందినది. (దాక్యుమెంట్ నెం.1874/1989, తేది:16-03-1989 ప్రకారం) హద్దులు: తూర్పు: 60 అ॥ల మున్సిపల్ రోడ్డు, దక్షిణం: ముంతాజ్ బేగం మరియు దరఖాస్తుదారుల ఆస్తి, పడమర: ప్లాటు నెంలు.99 & 100, ఉత్తరం: ప్లాటు నెం.124.

రిజర్వు ధర : రూ.1,47,00,000/- ధరావత్తు : రూ.14,70,000/- బిడ్ పెంపుదల : రూ.20,000/-

ఇ-వేలం తేదీ : 16-11-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు

పై ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది:23-10-2026 నుండి 15-11-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవిరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్ సైట్ : **www.sbi.co.in